# మద్దతు ధర కొనుగోళ్లు మరియు మార్కెటింగ్ శాఖ ఈ-సర్వీసెస్‌పై సమీక్ష

వ్యవసాయ మరియు సహకార శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ పార్థసారథి IAS గారు పత్తి మరియు కందుల కొనుగోళ్లపై జిల్లాలలోని మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ మరియు సి.సి.ఐ. బ్రాంచ్ మేనేజర్లతో తేదీ. 08.01.2019న ఉదయం 11.00 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అదేవిధంగా, వ్యవసాయమార్కెటింగ్ శాఖలో అమలవుతున్న ఈ సర్వీసెస్‌పై కూడా సమీక్ష నిర్వహించడమైనది. సచివాలయం నుండి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు మార్కెటింగ్ శాఖ సంచాలకులు శ్రీమతి జి. లక్ష్మీబాయి, మార్క్‌ఫెడ్ మరియు గిడ్డంగుల శాఖ ఎం.డి. వి. భాస్కరాచారి, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

2018-19 సంవత్సరమున కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ.) వారు ఇప్పటివరకు రూ. 731.00 కోట్ల విలువైన 134805 మెట్రిక్ టన్నుల పత్తిని 54,512 మంది రైతుల నుంచి కనీస మద్ధతు ధరకు కొనుగోలు చేసినట్లు మార్కెటింగ్ శాఖ సంచాలకులు శ్రీమతి జి.లక్ష్మీబాయి గారు తెలిపారు. ఇప్పటివరకు రైతులకు రూ. 567.00 కోట్లు చెల్లించినట్లు తెలియజేయడమైనది.

అదేవిధంగా, 2018-19 సంత్సరమున 146 కందుల కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించి, ఇప్పటివరకు 19 కేంద్రాల ద్వారా 17,017 మెట్రిక్ టన్నుల కందులను కొనుగోలు చేయడమైనదని మార్క్‌ఫెడ్ ఎం.డి. వి. భాస్కరాచారి గారు తెలిపారు. వీటి విలువ రూ. 96.65 కోట్లు.

ఈ సమావేశంలో ఆయా జిల్లా మార్కెటింగ్ అధికారులు, సి.సి.ఐ. అధికారులు మరియు మార్క్‌ఫెడ్ అధికారులతో సమీక్షించి ఈ క్రింది ఆదేశాలు జారీ చేయడమైనది:-

- రాష్ట్రంలో పత్తి మార్కెట్ ధరలు తగ్గుతున్నందున రైతుల వద్ద నుంచి కనీస మద్ధతు ధరకు పత్తిని కొనుటకు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రకటించిన 202 జిన్నింగ్ మిల్లులతోపాటు 27 మార్కెట్ యార్డుల నందు రైతుల నుండి పత్తి కొనుగోలు వేగవంతం చేయటకై సి.సి.ఐ. అధికారులను ఆదేశించడమైనది. ఇట్టి విషయమై మార్కెట్ కార్యదర్శులు ప్రతిరోజు సమీక్షించుకొని రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిందిగా ఆదేశించడమైనది.

- సి.సి.ఐ. కొనుగోళ్లలో రైతులకు చెల్లింపుల విషయంలో జాప్యం జరుగుతున్నట్లు గమనించి అందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించడమైనది.
- ముఖ్యంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ పరిధిలోని కొనుగోలు కేంద్రముల నందు రైతులకు చెల్లింపుల విషయంలో పది రోజులకుపైగా జాప్యం జరుగుతూ డిసెంబర్ 24వ తేదీ తర్వాత కొనుగోలు చేసిన రైతులకు తేదీ. 07.01.2019 వరకు చెల్లింపులు జరగనట్లు గమనించి ఆ కొనుగోలు కేంద్రమునకు సంబంధించిన కాటన్ పర్చేసింగ్ ఆఫీసర్‌ను మార్చాల్సిందిగా ఆదేశించడమైనది. రాష్ట్రంలోని ఏ కొనుగోలు కేంద్రంలోనైననూ 72 గంటల్లో రైతులకు చెల్లింపులు జరిగేవిధంగా మార్కెటింగ్ శాఖ తయారు చేసిన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించాల్సిందిగా ఆదేశించడమైనది.
- దేశవ్యాప్తంగా మార్కెట్లలో పత్తి ధరలు తగ్గుతున్నందున అన్ని కొనుగోలు కేంద్రాలు వారానికి ఆరు రోజులు కొనుగోలు చేసి రైతులకు పత్తి మార్కెటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడమైనది.
- మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారులు, ప్రాంతీయ అధికారులు మరియు కాటన్ ప్రత్యేకాధికారులు ప్రతిరోజు కొనుగోలు కేంద్రం వారిగా సమీక్షించుకొని తగిన జాగ్రత్తలు తీసుకొని రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిందిగా ఆదేశించడమైనది.
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో మార్కెటింగ్ శాఖ సాఫ్ట్‌వేర్ ద్వారానే పత్తి కొనుగోలు జరుగుతున్నప్పటికీ, మార్కెటింగ్ మరియు సి.సి.ఐ. అధికారులు డిజిటల్ సంతకం చేయుటకు మాత్రమే పరిమితమైనట్లు గమనించడమైనది. ఇకనుంచి అన్ని కొనుగోలు కేంద్రాల నందు సి.సి.ఐ.కు రైతుల కొనుగోలు వివరాలు ఆన్‌లైన్ ద్వారానే పంపి, తద్వారా చేల్లింపులు చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించడమైనది. దీని ద్వారా ఆన్‌లైన్ చెల్లింపుల్లో జాప్యాన్ని కూడా నివారించి చెల్లింపులు మరింత వేగవంతంగా నిర్వహించుటకు అవకాశం ఉంటుంది.

కందులు:-

- 2017-18 సంవత్సరమున ఏర్పాటు చేసిన విధంగానే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపాదించిన మిగిలిన 127 కొనుగోలు కేంద్రాలన్నింటినీ రైతుల సౌకర్యార్థం తేదీ. 09.01.2019న ప్రారంభించాల్సిందిగా ఆదేశించడమైనది.
- కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ప్రారంభ తేదీ మరియు వాటికి సంబంధించిన నియమ నిబంధనలపై జిల్లా పౌరసంబంధాల అధికారి ద్వారా తేదీ. 10.01.2019న మరియు తేదీ. 11.01.2019న కనిపించే విధంగా పత్రికా ప్రకటన జారీ చేయాల్సిందిగా జిల్లా మార్కెటింగ్ మరియు మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించడమైనది.
- రైతులు కందులు అమ్ముటకై కొనుగోలు కేంద్రం వద్దకు వచ్చే సమయంలోనే ధృవపత్రాలు అనగా పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ప్రతి మరియు అగ్రికల్చర్ అధికారి వద్ద ధృవీకరించుకొని తెచ్చేవిధంగా రైతులకు అవగాహన కల్పించాల్సిందిగా జిల్లా మార్కెటింగ్ మరియు మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించడమైనది.
- ముఖ్యంగా రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసిన కందులను గోదాముల వద్ద దించుకొని నిల్వ చేసుకున్న గోదాముల రశీదు ఇచ్చుటలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి రైతులకు అమ్మకపు మొత్తమును వెంటనే చెల్లించాల్సిందిగా అధికారులను ఆదేశించడమైనది.
- కందుల కొనుగోళ్లలో గతంలో జరిగిన పొరపాట్లు మరల జరగకుండా రైతుల ముసుగులో ఇతరులు కందులు అమ్మకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించడమైనది. మహబూబ్‌నగర్ జిల్లా నందు ఇతర రాష్ట్రంలోని కందులు మన రాష్ట్రానికి రాకుండా ఏర్పాటు చేసిన విధంగా ఇతర జిల్లాల అధికారులు కూడా చర్యలు చేపట్టాలి.

ఈ సర్వీసెస్:-

- రాష్ట్రంలో ఈ-సర్వీసెస్ విధానం ద్వారా ఆన్‌లైన్ ట్రేడింగ్, అడ్తీదారు లైసెన్స్ మరియు ఆన్‌లైన్ పర్మిట్లను తేదీ 24.12.2018న ప్రారంభించడం జరిగింది.
- అదేవిధంగా, గిడ్డంగులు, శీతల గిడ్డంగులు, ప్రాసెసింగ్ యూనిట్లు, మరియు ప్రత్యక్ష కొనుగోలు కేంద్రాలకు ఆన్‌లైన్ లైసెన్స్‌లను తేదీ. 31.03.2019 నుండి జారీ చేయాల్సిందిగా ఆదేశించడమైనది. ఆయా జిల్లాల్లోని వ్యాపారస్తులు మరియు కమీషన్ ఏజెంట్లతో జిల్లా మార్కెటింగ్ అధికారులు మరియు మార్కెట్ కార్యదర్శులు సమీక్ష నిర్వహించాల్సిందిగా ఆదేశించడమైనది.
- మార్కెట్ కమిటీలు, వాటి ఆదాయం కోసం జారీ చేసే ఈ-రశీదు విధానాన్ని మొదటి విడతలోని 24 మార్కెట్ కమిటీ కార్యదర్శులందరూ తేదీ. 07.01.2019 నాటికి అమలు చేయుటకు లక్ష్యం నిర్దేశించగా, 22 మార్కెట్  కమిటీలు ఆ లక్ష్యాన్ని సాధించాయి. రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన మార్కెట్ కమిటీలలో దశలవారీగా ఫిబ్రవరి, 2019 నాటికి ఈ-రశీదు విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిందిగా ఆదేశించడమైనది.
- ఈ-సర్వీసెస్ విధానాన్ని ఈ-నామ్ తోపాటు పూర్తిస్థాయిలో అమలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడమైనది. లేనిచో, సంబంధిత కార్యదర్శులపై క్రమశిక్షణా చర్యలు గైకొనబడును.